TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 79 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ మంగళవారం.14.10.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




## రూ.251 కోట్లతో సమ్మక్క-సారలమ్మ ఆలయ అభివృద్ధి




ములుగు :అమృత్ తెలంగాణ: మేడారం సమ్మక్క-సారలమ్మ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం రూ. 251కోట్లు ఖర్చు చేయనున్నట్టు వరంగల్ ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సోమవారం ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలం మేడారానికి హెలికా ప్టర్‌లో మధ్యాహ్నం చేరుకున్న మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ దనసరి సీతక్క, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్‌కి జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర, ఎస్పీ శబరిష్, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మేడారంలో సమ్మక్క-సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులను వారు పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మంత్రులు పొంగులేటి, సీతక్క మాట్లాడుతూ.. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ 90 రోజుల్లో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రకృతి ఒడిలో ఉన్నట్టుగా ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. ఒకే సమయంలో గుడి నిర్మాణం, జాతర పనుల నిర్వహణ చేయాల్సి ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు. అనంతరం ఎంపీ పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ.. గతంలో మేడారం జంపన్న వాగుపై వంతెన నిర్మాణం కేవలం 45 రోజుల్లో పూర్తి చేశారని, ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి పనులు కూడా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.

విజయవంతంగా పూర్తి చేస్తాం : మంత్రి పొంగులేటి

అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. 2026 జనవరిలో మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతుందని తెలిపారు. దేవతల సందర్శనార్థం వచ్చే భక్తులకు ఎలాంటి లోటు పాట్లు జరగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. మహా జాతర సమీపిస్తున్న నేపథ్యంలో సమ్మక్క-సారలమ్మ గద్దెల పునరుద్ధరణ అభివృద్ధి పనులను 90 రోజులలో పూర్తిచేసేలా ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేశామని తెలిపారు. ఇప్పటికే గద్దెల ప్రాంగణాన్ని అభివృద్ధి చేయడం కోసం రూ. 101 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని, మరో రూ. 71 కోట్ల పనుల కోసం టెండర్లు పిలిచామని అన్నారు. సమ్మక్క సారలమ్మ దీవెనలతో మహా జాతరను విజయవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. 2024లో జరిగిన జాతరకు విచ్చేసిన భక్తుల సంఖ్య కంటే 2026 జనవరిలో జరిగే మహా జాతరకు వచ్చే భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్‌రావు, గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఈఎన్‌సీ, ఆర్డీఓ వెంకటేష్, పూజారులు, జిల్లా అధికారులు, ఆర్కిటెక్చర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డి కన్నుమూత



చేవెళ్ల : అమృత్ తెలంగాణ: రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డి (84) అనారోగ్యకారణాలతో సోమవారం మృతిచెందారు. చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే, న్యూస్ అండ్ సర్వీసెస్ సిండికేట్ (ఎన్ఎస్ఎస్) మేనేజింగ్ డైరెక్టర్ కొండా లక్ష్మారెడ్డి కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. జర్నలిజం పట్ల మక్కువతో ఆయన 1980లో స్థానిక వార్తా సంస్థ ఎన్ఎస్ఎస్‌ను ప్రారంభించారు. జూబ్లీహిల్స్ జర్నలిస్ట్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, ప్రెస్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షునిగా కూడా లక్ష్మారెడ్డి పనిచేశారు. ఆయన రాజకీయ జీవితం మొత్తం కాంగ్రెస్‌లో సాగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొండా వెంకట రంగారెడ్డి మనవడు కొండా లక్ష్మారెడ్డి. తన రాజకీయ జీవితంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) ప్రతినిధి, గ్రీవెన్స్ సెల్ చైర్మెన్‌తో సహా వివిధ పదవులను నిర్వహించారు. కొండా లక్ష్మారెడ్డి 1983-85 మధ్యకాలంలో చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజలకు సేవలందించారు. అనంతరం 1999, 2014 పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయారు.

కొండా లక్ష్మారెడ్డి మృతిపై సీఎం సంతాపం

చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డి మృతిపై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు ఎన్ఎస్ఎస్ వార్తా ఏజెన్సీ స్థాపకుడిగా, శాసన సభ్యుడిగా, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా, జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ప్రెసిడెంట్‌గా ఆయన సేవలందించారని కొనియాడారు. లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులకు సీఎం తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి కొండా లక్ష్మారెడ్డి మృతిపై సంతాపం తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు తొలిరోజు 10 నామినేషన్లు




హైదరాబాద్ అమృత్ తెలంగాణ: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నామినేషన్ల పర్వం మొదలైంది. సోమవారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో మొదటిరోజు 10 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఈ క్రమంలో నిరుద్యోగుల నుంచి పెద్దమొత్తంలో నామినేషన్లు దాఖలు చేస్తామని రాష్ట్ర నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ కందరపల్లి కాశీనాథ్ ప్రకటించారు. మరోవైపు ఉద్యమకారులను విస్మరించిన పార్టీలకు ఈ ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన బుద్ధి చెబుతామంటూ టీయూ జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు హెచ్చరించారు. ఉద్యోగ నియామకాల్లో ఎస్సీల్లోని 58 కులాలకు తీరని అన్యాయం జరిగిందని, అందుకే జిల్లాల వారీగా 200 మంది మాలలు నామినేషన్లు వేస్తారని ఆ సంఘానికి చెందిన నేతలు తెలిపారు. ఉదయం 11.00 నుంచి మధ్యాహ్నం 03.00 గంటల వరకు పలువురు నామినేషన్లను దాఖలు చేయగా రిటర్నింగ్ అధికారి వి. సాయిరాం స్వీకరించారు. అందులో రెండు రిజిస్టర్డ్ పార్టీల అభ్యర్థులు కాగా, 8 స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. తెలంగాణా పునర్ నిర్మాణ సమితి తరుపున పూస శ్రీనివాస్, నవతరం పార్టీ నుంచి అర్వపల్లి శ్రీనివాసరావు నామినేషన్ దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా సిలివేరు శ్రీకాంత్, పెసరకాయల పరీక్షిత్‌రెడ్డి, చలిక చంద్రశేఖర్, సపవత్ సుమన్, వేముల విక్రమ్‌రెడ్డి, ఇబ్రహీం ఖాన్, సయ్యద్ ముస్తఫా హుస్సేన్, సల్మాన్ ఖాన్ నామినేషన్‌లు దాఖలు చేశారు.

జిల్లా ఎన్నికల అధికారి సందర్శన

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల కావడంతో షేక్‌పేట తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వి.కర్ణన్ సందర్శించారు. 'ఇర్‌వో, ఏఆర్‌వోలతో సమీక్షించారు. నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేలా 'ఇసీఐ' నిబంధనలకు లోబడి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని, నామినేషన్‌ల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో పూర్తిచేస్తామని తెలిపారు.

24వరకు సమయం

ఉప్ప ఎన్నికల నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కోట్ల విజయబాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో 21వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 22న నామినేషన్లను పరిశీలన, నామినేషన్లు ఉపసంహారణకు ఈ నెల 24వరకు సమయం ఉంది. నవంబర్ 11న పోలింగ్, 14న కౌంటింగ్ జరగనుంది. 16న ఎన్నికల ప్రక్రియ పూర్తి స్థాయిలో ముగియనుంది. ఈనెల 21 వరకు నామినేషన్లకు అవకాశం ఉండటంతో పెద్దఎత్తున దాఖలయ్యే అవకాశముందని జీహెచ్ఎంసీ అధికారులు అంచనా వేస్తున్నారు.

## కాంగ్రెస్ అధికార దుర్వినియోగం




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. దొంగ ఓట్ల నమోదు, కాంగ్రెస్ అధికార దుర్వినియోగంపై పార్టీ సీనియర్ నేతలతో కలిసి సోమవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జాతీయస్థాయిలో ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ ఓటు చోరీ ఉద్యమం చేస్తుంటే%ొ% ఇక్కడ మాత్రం చోరీ ఓట్లతో గెలవడానికి కాంగ్రెస్ ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఒకే ఇంట్లో 50 దొంగ ఓట్లను నమోదు చేసిన ఘటనపై ఆధారాలను ఎన్నికల సంఘానికి సమర్పించినట్టు తెలిపారు. మొత్తం నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ 20వేలకు పైగా దొంగ ఓట్లను నమోదు చేయించిందని ఆరోపించారు. ఒక్కో వ్యక్తికి మూడు ఎన్నికల గుర్తింపు కార్డులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఇష్టా రాజ్యంగా నిధులు వెచ్చించి ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా ప్రజలకు తాయిలాలు అందిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర మంత్రులందరూ జూబ్లీహిల్స్‌కు మకాం మార్చి ప్రజలను ప్రలోభ పెడుతున్నారని విమర్శించారు. దొంగ ఓట్లతో పాటు అధికార దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరపాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## రాజ్యాంగం వల్లే ఐక్యంగా భారత్



న్యూఢిల్లీ : అమృత్ తెలంగాణ: రాజ్యాంగం కారణంగానే భారత్ ఐక్యంగా ఉందని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. పొరుగుదేశాల్లో పౌర నిరసనలు, గందరగోళ పరిస్థితులు తలెత్తినప్పటికీ.. భారతదేశం బలంగా, ఐక్యంగా ఉండేలా రాజ్యాంగం హామీ ఇచ్చిందని అన్నారు. ఆదివారం మహారాష్ట్రలోని రత్నగిరిజిల్లాలోని మందన్‌గడ్ తాలూకాలోని ఒక కోర్టు భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. "దేశం ఐక్యంగా ఉందని, అభివృద్ధి పథంలో పయనిస్తోంది. అంతర్గతంగా అత్యవసరపరిస్థితిని చూశాం. కానీ మనం బలంగా, ఐక్యంగా ఉన్నాము. దానికి కారణం డా.బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం. రాజ్యాంగం కారణంగానే అల్లర్లు, నిరసనల వంటి పరిస్థితులు నెలకొన్న పొరుగుదేశాల కన్నా భిన్నంగా ఉండగలిగాం" అని అన్నారు. రాజ్యాంగ నిర్మాత, ప్రముఖ సంఘ సంస్కర్త డా.బి.ఆర్.అంబేద్కర్ స్వస్థలమైన అంబాదావే ప్రాంతంలో కోర్టు భవనం నిర్మించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గత 22ఏండ్లలో జడ్జీగా, నేను న్యాయవ్యవస్థ వికేంద్రీకరణకు మద్దతు ఇచ్చానని అన్నారు. అనేక న్యాయ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను పూర్తయ్యేలా చూసుకున్నానని అన్నారు. కొల్హాపూర్ సర్క్యూట్ బెంచ్ (బాంబే హైకోర్టు), రెండేండ్లలో పూర్తయిన మందన్‌గడ్ కోర్టు భవనం తనకు పూర్తి సంతృప్తినిచ్చాయని అన్నారు.

## జిల్లాలోని ప్రతి విద్యార్థికి అపార్ ఐడి తప్పనిసరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆన్నారు.

అదిలాబాద్ రూరల్, అర్బన్, మావల లో క్యాంప్ ఏర్పాటు



అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి సోమవారం ఆదిలాబాద్ అర్బన్, ఆదిలాబాద్ రూరల్ , మావల మండలాలకు సంబంధించిన ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు , ఆర్డీఓ , జిల్లా అధికారులు మున్సిపల్ కమిషనర్ , జిల్లా పంచాయతీ అధికారి జిల్లా ఈ మేనేజర్ లతో గూగుల్ మీట్ ద్వారా పలు అంశాల పై జిల్లా కలెక్టర్ చర్చించి ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 15వ తారీకు నుంచి ఈ మూడు మండలాలలో ఒకేసారి ఆధార్ అప్డేషన్ , బర్త్ సర్టిఫికెట్స్, రెసిడెంట్ సర్టిఫికెట్స్ క్యాంప్స్ నిర్వహించబడతాయని దీనికి సంబంధించి అధికారులు అన్నీ కూడా సిద్ధం చేసుకుని ఈ మూడు మండలాలలో విద్యార్థులకు అపార్ ఐడి జనరేట్ చేయడానికి అన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు . ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ సెక్టోరల్ అధికారి రఘు రమణ మూడు మండలాల ఎంఈఓ లు , ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు అండగా ఉంటా

వారి కష్టాలను నా కష్టాలుగా బావిస్తా..ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



గద్వాల అమృత్ తెలంగాణ అక్టోబర్ 13 నూతన ప్రెస్ క్లబ్ హడక్ కమీటీ ఎన్నికైన సందర్భంగా కమిటి సభ్యులు అందరు గౌరవ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని కలిశారు..ఈ సందర్భంగా అడహాక్ కమిటీలో ఎన్నికైన సభ్యులు శ్రీనివాస్,గొకరన్న,లోకేష్,రాఘువా బంగారు,ముస్తఫా లను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సన్మానించారు.అలాగే కమిటి సభ్యులతో పాటు పలువురు జర్నలిస్టులందురూ ఎమ్మెల్యేను సన్నానించి వారి సమస్యలను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి విన్నవించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లడుతూ జర్నలిస్టులకు అన్నివిధాలా నా సహాయ,సహకారాలు ఉంటాయని ప్రస్తుతం గద్వాల జర్నలిస్టులకు ఉన్న ప్రధాన ఇండ్ల సమస్య తీర్చడానికి కృషీ చేస్తనని ఎమ్మెల్యే తెలిపారు

## ప్రజావాణిలో121 దరఖాస్తులు



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయా మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపుకలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, ట్రైనీ కలెక్టర్ సలోని. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి లో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయా ప్రాంతాల నుండి వచ్చిన దరఖాస్తుదారుల నుండి జిల్లా కలెక్టర్ రాజర్షి షా అర్జీలను స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు ఇస్తూ తక్షణమే పరిష్కరించాలని, దరఖాస్తుదారుని అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట వ్యవధిలో , త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు సంబంధించిన 121 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, ముఖ్యంగా dwo, సోషల్ వెల్ఫేర్, dmho, హౌసింగ్, రెవెన్యూ, వ్యవసాయం, తదితర శాఖలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అనంతరం పెండింగ్ దరఖాస్తుల పై ఆరా తీసి తక్షణమే పరిష్కరించాలని ఆన్నారు.

ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటి కలెక్టర్ వంశీ కృష్ణ రెడ్డి, rdo స్రవంతి, రెవెన్యు విభాగం, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.



ప్రజల నుండి ఆర్జీలు స్వీకరిస్తున్న జిల్లా పాలనాధికారి అభిలాష అభినవ్



హాజరైన జిల్లా అధికారులు

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు ప్రజావాణి కార్యక్రమం అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని చెప్పారు. అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఫేషియల్ రికగ్నైజేషన్ హాజరు పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు విద్యాసంస్థల్లో వంద శాతం ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక అధికారులు అందరూ ప్రభుత్వ విద్యాసంస్థలను నిరంతరం తనికి చేస్తూ ఉండాలని చెప్పారు. ఈ నెల 15 వ తేదీ నుంచి నవంబర్ 14 వ తేదీ వరకు పశువుల్లో ఫుట్ అండ్ మౌత్ వ్యాధి నిర్మూలనకు గాను టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెండింగ్ లో ఉన్న వరద నష్ట నివారణ బకాయిలు చెల్లించేలా తహాశీల్దార్లు చొరవ చూపాలని పేర్కొన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకల్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డైట్ కళాశాలలో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ కు ప్రశస్త యాప్ మరియు సి డబ్ల్యూ ఎస్ ఎన్ టైటిల్మెంట్స్ మరియు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ పైన ఓరియంటేషన్ ట్రైనింగ్ కార్యక్రమం




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి డైట్ కళాశాలలో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ కు ప్రశస్త యాప్ మరియు సి డబ్ల్యూ ఎస్ ఎన్ టైటిల్మెంట్స్ మరియు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ పైన ఓరియంటేషన్ ట్రైనింగ్ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా పాల్గొని భవిత కేంద్రం ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు, శిక్షణా నిర్వాహకులకు పలు సూచనలు సలహాలు చేశారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ డైట్ కళాశాలలో IERPs , special education teachers కు ప్రశస్త యాప్ , సి డబ్ల్యూ ఎస్ ఎన్ టైటిల్మెంట్స్ , టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ పైన ఓరియంటేషన్ ట్రైనింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ట్రైనింగ్ ముఖ్య ఉద్దేశం ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్యా ఆరోగ్య సౌకర్యాలు మెరుగుపరచడం సిడబ్ల్యూఎస్ఎన్ పిల్లలు ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్య పై ఐఆర్పిఎస్ స్పెషలైజేటర్స్ కు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా జిల్లా పాలనాధికారి సహకారంతో కొనుగోలు చేసినటువంటి ట్రైనింగ్ , టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ని పరిశీలించడం జరిగింది .

ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సలోని, జిల్లా విద్యాశాఖ అధికారులు cmo and ie coordinator Ushkam , తిరుపతి ,అధికారులు అలాగే డైట్ కళాశాల ప్రిన్సిపల్ కిరణ్ హాజరు కావడం జరిగింది .

# తెగువకు సత్కారం.

**దారిదోపిడి జరిగిన వెంటనే తేరుకొని, దోపిడీ దొంగలను వెంబడించి పోలీసులకు ఆధారాలను సంపాదించిన బాధితుడు.**

**శాలువాతో సత్కరించి అభినందించిన ఆదిలాబాద్ డీఎస్పి ఎల్ జీవన్ రెడ్డి**

**దారి దోపిడీ దొంగలను రెండు రోజుల్లో పట్టుకుని జిల్లా జైలుకు తరలించిన మావల పోలీస్ సిబ్బంది.**

**ముగ్గురు దారి దోపిడీ దొంగల అరెస్ట్, రిమాండ్.**




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఈనెల ఏడవ తారీఖున సాయంత్రం సమయంలో ఆదిలాబాద్ పట్టణానికి చెందిన బాధితుడు వికాస్ మోజే స్థానిక వ్యాపారి వద్ద గుమస్తాగా పని చేస్తూ ఇచ్చోడ పట్టణానికి వెళ్లి అక్కడ డబ్బులను తీసుకొని అదిలాబాద్ కి తిరిగి వస్తుండగా ముగ్గురు నిందితులు ఆదిలాబాద్ శివారులో గల దేవాపూర్ చెక్ పోస్ట్ దాటిన వెంటనే అతనిని పట్టుకొని దాడి చేసి అతని వద్ద ఉన్నటువంటి దాదాపు 4,15,000 రూపాయలను తీసుకొని పారిపోయే క్రమంలో, బాధితుడు వెంటనే గ్రహించి వారిని ఎలాగైనా పట్టుకోవాలని ఉద్దేశంతో పారిపోతున్న నిందితులను ప్రాణాలకు తెగించి అత్యంత వేగంతో వాహనాన్ని నడిపి వారి వాహనం మరియు ముఖచిత్రాలు కనబడేలా వీడియోను చిత్రీకరించడం జరిగింది. నిందితులు ముగ్గురు

1) జాదవ్ అంకుష్

2) ముండే సచ్చిదానంద్

3) కేంద్ర శంకర్ (ప్రధాన నిందితుడు) ముగ్గురులో ఇద్దరిని 9వ తారీఖున మరియు ప్రధాన నిందితుడిని 11 వ తారీఖున అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పీఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. నిందితులు పారిపోయే క్రమంలో బాధితున్ని తన్నే ప్రయత్నం చేసి ప్రమాదానికి గురి చేసే ప్రయత్నం చేయడం జరిగింది బాధితుడు ఎలాగైనా వారిని పట్టుకోవాలని ఆలోచనతో వారిని వెంబడించగా జాతీయ రహదారి నుండి కిందికి బట్టి సావర్గం గ్రామం సైడు వెళ్తూ వాహనాన్ని విడిచిపెట్టి కంచెను దూకి పంట పొలాలలోకి వెళ్లి పారిపోవడం జరిగింది. ఈ ఘటనపై డయల్ 100 ద్వారా వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని ఆదిలాబాద్ డిఎస్పి మరియు మావల సీఐ కేసును దర్యాప్తు ప్రారంభించి, జిల్లా ఎస్పీ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి 24 గంటల్లో పూర్తి చేసి నిందితులను పట్టుకోవడం జరిగింది. వారిని పట్టుకొని వారి వద్ద నుండి 45000 నగదు మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని మావల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. బాధితుడు తన ప్రాణాలకు తెగించి నిందితుల ముఖచిత్రాలు కనబడేలా ఉన్నటువంటి ఆధారాలను సేకరించి పోలీసులకు అందజేయడం తో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈరోజు బాధితున్ని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తన కార్యాలయానికి ఆహ్వానించి మావల సీఐ కర్ర స్వామి తో కలిసి బాధితులైనటువంటి వికాస్ మోజేను శాలువాతో సత్కరించి తన వీరోచిత, సాహసోపేతంగా తెగించి వెంబడించి దొంగలు భయపెట్టిన భయపడకుండా ఆధారాలను సేకరించినందుకు అభినందించడం జరిగింది. నిందితులపై మావల పోలీస్ స్టేషన్ నందు

## నూతన మద్యం పాలసీ 2025-2027 లో రిటైలర్ మార్జిన్.




అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి దరఖాస్తు దారుల కు తెలియ చేయునది. మద్యం విక్రయాల్లో ఆర్డినరీ లిక్కర్ పైన 27% మార్జిన్, మీడియం, ప్రీమియం మరియు బీర్ ల పైన 20% మార్జిన్ ఉంటున్నాదనీ శ్రీ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారీ, నిర్మల్ తెలిపారు. 01.12.2023 నుంచి 30.09.2025 వరకు గెజిట్ సీరియల్ నెంబర్ 1 నుంచి 47 వరకు (22) నెలల కాలం లో ప్రతి మద్యం షాపు ద్వారా జరిగిన క్రయ విక్రయాలు జిల్లా ఎక్సైజ్ కార్యాలయం నోటీస్ బోర్డు లో పెట్టడం జరిగింది. అప్లికేషన్/ దరఖాస్తులను జిల్లా కార్యాలయం లో ఉచితంగా ఇస్తామని తెలిపారు.

దరఖాస్తులను అక్టోబరు 18 వరకు స్వీకరణకు గడువు ఉంది.

అక్టోబరు 23న మద్యం దుకాణాల దరఖాస్తులను లాటరీ

పద్ధతి లో డ్రా ద్వారా ఎంపిక చేస్తారు. జిల్లా కలెక్టరు గారి ఆధ్వర్యంలో ఎంపిక చేస్తారు.

ప్రతి దరఖాస్తుకు ఆధార్ కార్డు లేదా పాన్ కార్డు, మరియు మూడు (3) కలర్ పాస్పోర్ట్ సైజ్ ఫోటో లు జత చేయాలి. ప్రతి దరఖాస్తు వెంబడి రూ.3,00,000/- (మూడు లక్షలు) దరఖాస్తు రుసుంగా నాన్ రిఫండబుల్ ఫీ చెల్లించాలి.

ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైన వేయడాని అవకాశం ఉంటుంది. ఒకరు ఎన్ని మద్యం దుకాణాలకైనా దరఖాస్తులను వేయడానికి అవకాశం కల్పించారు.

డిడి లేద చలాన్లను "జిల్లా ప్రొహిబిషన్ మరియు ఏక్సైజ్ అధికారి, నిర్మల్ పేరు మీద ( డిస్టిక్ పబ్లికేషన్ మరియు ఎక్సైజ్ ఆఫీస్ నిర్మల్ లేదా కమిషనర్ పబ్లికేషన్ మరియు ఎక్సైజ్ హైదరాబాద్ పేరున తీయాల్సి ఉంటుంది.

దరఖాస్తు ఫారాలను జిల్లా ప్రొహిబిషన్ మరియు ఏక్సైజ్-అధికారి నిర్మల్, 2వ అంతస్తు. రూం నెం.13 లోని, IDOC, కలెక్టరేట్, నిర్మల్ లొ దాఖలు చేయాలని ఒక ప్రకటన లొ తెలిపారు. మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి ఈ దిగువ ఫోన్ నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

Md. Abdul Razak, Excise Superintendent, DP&EO, Nirmal.
8712658774,
Sri. Nazeer Hussain, CI Bhainsa
8712658790,
ri. N. Rangaswamy,
CI Nirmal.
8712658791.
From.
Md. Abdul Razak,
District Prohibition and Excise Officer, Nirmal.

## బీసీలకు 42 శాతంతో స్థానిక ఎన్నికలను నిర్వహించాలి

జన్నారం :అమృత్ తెలంగాణ: హైకోర్టు ఇచ్చిన స్టే ని వేకెట్ చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ తో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరు చంద్రయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రధాన రహదారిపై బీసీ సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో ధర్నా నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ .. బీసీ జాతీయ రాష్ట్ర బీ సీ సంఘాల పిలుపు ననుసరించి మండల బీసీ సంఘం తరఫున జాతీయ రహదారుల దిగ్బంధం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రములో రాస్తా రోకో నిర్వహించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన బీసీలకు 42 శాతం హామీని నిలబెట్టుకోవాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రంలో కుల గణన చేపట్టడమూ అసెంబ్లీలో బీ సీ బిల్లు ప్రవేశపెట్టే ఆమోదించడమూ, గవర్నర్ కి బిల్లును పంపించడం చివరికి జీ ఓ నెంబర్ 9 నీ విడుదల చేయడం జరిగిందన్నారు.. ఈ విషయంగా రెడ్డి జాగృతి సంఘం తరఫున హైకోర్టులో కేసు వేయడం వలన స్టే విధించింద దారుణం అన్నారు . దీంతో స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయినాయనీ, మండిపడ్డారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మోహన్ రావ్ పాటిల్ గారు





బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న ప్రజా ట్రస్ట్ చైర్మన్ బోస్లే మోహన్రావు పటేల్

లోకేశ్వరం అక్టోబర్ 13 అమృత్ తెలంగాణ లోకేశ్వరం మండలంలోని హావర్గ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో పాటు ఇతర కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్ రావు పాటిల్ పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం ఇచ్చారు.. ఆయన వెంట పలువురు పాల్గొన్నారు

# నర్సాపూర్ (జి)లో పంచాయతీ అవినీతిపై గ్రేవింగ్స్‌లో వినతి పత్రం







తాసిల్దార్ శ్రీకాంత్ కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

నర్సాపూర్ (జి)అక్టోబర్ అక్టోబర్ 13 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలలో జరిగిన అవకతవకలపై హ్యూమన్ రైట్స్ సభ్యులు సోమవారం నర్సాపూర్ (జి) తహసిల్దార్ కార్యాలయంలో గ్రేవింగ్స్‌లో వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామాల్లోనినిధులదుర్వినియోగం,పనుల్లోనాణ్యతాలోపాలపై సమగ్రవిచారణ జరిపించాలని,అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. తహసిల్దార్తమఫిర్యాదునుపరిశీలించిన్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ కర్ణాటక ఎమ్మెల్యే డాక్టర్ అజయ్ సింగ్ కు స్వాగతం పల్కిన ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు



కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్కు స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ నాయకులు

నిర్మల్ జిల్లా బైంసా అక్టోబర్ 13 అమృత్ తెలంగాణ బైంసా లో జరగబోయే కాంగ్రెస్ పార్టీ నూతన డీసీసీ అధ్యక్షుడు గా ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం బైంసా టౌన్ లోని గౌరీ ఫంక్షన్ హాల్‌లి లో కార్యకర్తల తో అభిప్రాయ సేకరణ కొరకు రాష్ట్ర పరిశీలకులు సోమవారం బైంసా డివిజన్ కి రావడంతో వారికి ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్, ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్జర్వర్ కర్ణాటక ఏమ్మెల్యే డాక్టర్ అజయ్ సింగ్, కు శాలువాతో సత్కరించి స్వాగతం పలకడం జరిగిందిలి ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ చంద్రే, మరియు మాజీ ఎంపీపీ భోజరామ్ పాటిల్, కుబీర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బసిరుద్దీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బంక బాబు, కుబీర్ మండలం యువ నాయకుడు పురం శెట్టి రవికుమార్, మాజీ యూత్ అధ్యక్షులు అట్టల్ దేవిదాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కుబీర్ మండలం జడే శ్రీనివాస్, సాయినాథ్ తదితరులు నాయకులు స్వాగతం పలికారు

# దివ్యాంగ విద్యార్థులకు కేటాయించిన ఉపాధ్యాయుని అదే స్థానంలో నియమించాలి




వినతి పత్రం అందజేస్తున్న ఆర్టీఐ కార్యకర్త సయ్యద్ కలీం

నిర్మల్ జిల్లా కుంటాల అక్టోబర్ 13 అమృత్ తెలంగాణ కుంటాల మండల కేంద్రంలో దివ్యాంగ విద్యార్థుల కోసం నియమితులైన ప్రత్యేక ఉపాధ్యాయుడిని సోషల్ ఉపాధ్యాయునిగా జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో నియమించడం తో మండలంలో ఉన్న దివ్యాంగ విద్యార్థుల హక్కులను కాలరాస్తున్నారని ఈ విషయం సమాచార హక్కు చట్టం 2005 దరఖాస్తు ద్వారా బహిర్గతం అయిందని సామాజిక కార్యకర్త సయ్యద్ కలీం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు దివ్యాంగుల పరిరక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు సక్రమంగా అమలు చేయాలని ఆదేశాలు జారీ చేస్తున్నా అవి కుంటాల మండల కేంద్రంలో బుట్ట దాఖలవుతున్నాయని దరఖాస్తులో పేర్కొన్నారు మండల కేంద్రము తో పాటు వివిధ గ్రామాల్లో బాలురు 42 బాలికలు 37 మెత్తం విద్యార్థుల సంఖ్య 79ఉన్నందున దివ్యాంగుల విద్య మానసిక వికాసం కోసం కృషి చేయాలని పేర్కొన్నారు దివ్యాంగుల కోసం కేటాయించిన ప్రత్యేక ఉపాధ్యాయుడిని సామాజిక శాస్త్రం కోసం కేటాయించిన మండల విద్యాశాఖ అధికారి పై దివ్యాంగుల చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

# మెటా ఫండ్ కేసులో మరో ఇద్దరు అరెస్ట్ జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్: పి. కరుణాకర్.




జగిత్యాల అమృత్ తెలంగాణ అక్టోబర్13 జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రిప్టో కరెన్సీ కి సంబంధించిన యూనిటీ మెటా ఫండ్ ప్రో లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని ఆశ చూపించి మోసం చేసిన ఇద్దరు నిందితులు 1) వరాల వెంకటేశ్వరరావు నివాసం హైదరాబాద్ 2) కస్తూరి శ్యాంసుందర్ నివాసం జగిత్యాల అను ఇద్దరు వ్యక్తుల్ని ఈరోజు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించి నట్లు జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ పీ. కరుణాకర్ తెలియపరిచారు

# మెటా ఫండ్ ,యూ బిట్, ఫేక్ యాప్ లను అరికట్టాలి. ప్రభుత్వాన్ని కోరిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి




జగిత్యాల అమృత్ తెలంగాణ అక్టోబర్ 13 జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధిక లాభాపేక్షతో పెట్టుబడులు పెట్టి అమాయక ప్రజలు మోసపోతున్నారు. ఫేక్ యాప్ ల ద్వారా అధిక లాభాపేక్షను ఎర చూపి, గ్రామీణ ప్రజలతో పాటు వివిధ హోదాల్లో ఉన్నవారు సైతం మెటాఫండ్, యు బిట్ లలో చైన్ విధానంలో పెట్టుబడులు పెట్టి మోసపోతున్నారు. పెట్టుబడి దారులకు విదేశీ టూర్లు, లక్సరీ వసతుల పేరిట అమాయక ప్రజలు ఆకర్షితులు చేసి మోసం చ3అంటున్నారు గతంలో ఫైనాన్స్ కంపెనీలు రెగ్యులేటరీ లేదు.ప్రస్తుతం క్రిప్టో కరెన్సీ పేరిట నకిలీ యాప్లు, వెబ్సైట్లు విస్తరించాయి. ఆర్ బి ఐ అనుమతులు లేకుండా చేపట్టే ఏ ఆర్థిక కార్యక్రమాలు అయినా చట్ట విరుద్ధమే. కేవలం జగిత్యాల జిల్లా లోనే సుమారు 1000 కోట్లు మోసపోయినట్లు లెక్కలు చెబుతున్నాయి. పెట్టుబడులు పెట్టిన వారికి ఏవిధమైన రశీదులు లేకుండానే పెట్టుబడులు పెడుతున్నారు. క్షణాల వ్యవధిలో యాప్ లు తొలగిస్తూ ఆధారాలు లేకుండా చేస్తున్నారు. జగిత్యాల పోలీసు యంత్రాంగం కేసులు నమోదు చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు నకిలీ యాప్ లలో పెట్టుబడులు పెట్టీ మోసపోయిన వారు పోలీసుల దృష్టికి వచ్చేది ఒక్క శాతం కూడా లేదు. ఫిర్యాదు చేసేందుకు ముందుకు రావడం లేదు రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, జూదం అరికట్టేందుకు చర్యలు చేపడుతోంది. చట్ట పరమైన చర్యలు తీసుకోవడం తో పాటు, రికవరీ అవుతుందో లేదో అని భయపడి కేసు పెట్టేందుకు ముందుకు రావడం లేదనీ అన్నారు నకిలీ యాప్ లలో అమాయక ప్రజలను పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించిన వారి ఆస్తులు జప్తు చేయాలి. పోలీసులు కేసులు నమోదు చేయడంతోపాటు రికవరీ చేస్తామనే విశ్వాసం బాధితుల్లో కల్పిస్తేనే ఫిర్యాదు చేసేందుకు ముందుకు వస్తారు. రియల్ ఎస్టేట్ లో పెట్టుబడులు తగ్గిపోయి, ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది.

ఆర్ బి ఐ అనుమతులు లేకుండా

నిర్వహిస్తున్న ఆర్థిక కార్యకలాపాలు

దేశ ఆర్థిక వ్యవస్థ పై ప్రభావం చూపుతుంది.

దేశ రక్షణ తో పాటు ఆర్థిక వ్యవస్థ రక్షణ కూడా ప్రధానం.

రాష్ట్ర పరిధిలో ఏ మేరకు నిలుపుదల చేస్తాం.. అని పరిశీలించి ఆర్థిక మోసాలు అరికట్టేలా చర్యలు చేపట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు

కేంద్ర హోమ్ శాఖ, ఆర్థిక శాఖ సైతం నకిలీ యాప్ లు, వెబ్సైట్ లలో పెట్టుబడులను అరికట్టేలా చొరవ తీసుకోవాలి

నకిలీ యాప్ లలో పెట్టుబడులు పెట్టీ మోసపోవడం జగిత్యాల జిల్లాకే పరిమితం కాలేదు అన్నారు సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణి యధాతథం సోమవారం 55 పిర్యాదులు. జిల్లా కలెక్టర్: సత్య ప్రసాద్



జగిత్యాల అమృత్ తెలంగాణ అక్టోబర్ 13 కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ప్రజల నుండి 55 ఫిర్యాదులు, వినతులను స్వయంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత, బి రాజగౌడ్, వివిధ ఆర్డీఓలు, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం.

# అశ్వరావుపేటలో భారీ వర్షం

అశ్వారావుపేట : అమృత్ తెలంగాణ: కొద్దిసేపు కురిసిన వర్షానికే రాష్ట్రీయ రహదారి ముంపుకు గురైంది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సోమవారం అశ్వారావుపేట నియోజకవర్గంలో కురుస్తున్న భారీ వర్షాలకు తల్లాడ %-% దేవరపల్లి రాష్ట్రీయ రహదారిలో అశ్వారావుపేట మండలం నారంవారిగూడెం సమీపంలో రహదారి పైకి వర్షపు నీరు చేరడంతో వాహనాలు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రోడ్ కనిపించని తీవ్రతతో వర్షపు నీటితో ముంపు కు గురికావడంతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఉత్తర భారత్ నుంచి ప్రారంభమైన నైరుతి రుతుపవనాలు తెలంగాణ ప్రాంతానికి చేరుకోవడంతో పాటుగా ఈ నెల 15 వ తేదీకి రుతుపవనాలు పూర్తిస్థాయిలో నిష్క్రమించే అవకాశాలు ఉండటంతో రాబోయే మూడు రోజులు భారీగా వర్షాలు పడే సూచనలున్నాయి అని వాతావరణ నిపుణులు తెలిపారు. అయితే ఈ రోడ్ కు ఇరువైపులా గృహాలు,ఉద్యాన నర్సరీలు ఏర్పాటు కావడంతో వర్షపు నీరు పారుదల కు కాలువలు లేకపోవడంతో వర్షపునీరు రోడ్డు పైకి పారుతుంది.

# ఆరోగ్య భారత్ మల్టీమీడియా ఆసుపత్రి ప్రారంభోత్సవంలో పాల్గొన్న మెట్ పల్లి (ఐజేయూ) సభ్యులు




మెట్ పల్లి అమృత్ తెలంగాణ అక్టోబర్ 13 మెట్ పల్లి పట్టణానికి చెందిన నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ / చైర్మన్, బిజెపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ రఘు. హైదరాబాదులో నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించి ప్రారంభించిన. ఆరోగ్య భారత్ మల్టీమీడియా ఆసుపత్రి ప్రారంభోత్సవానికి. పట్టణంలోని టియు డబ్ల్యూజే( ఐజేయు ) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్, ఉపాధ్యక్షుడు అఫ్రోజ్, ఈసీ మెంబర్ మహేందర్, జగిత్యాల జిల్లా ( ఐజేయు) ఈసీ మెంబర్ సాజిద్ పాషాలు హాజరయ్యారు. అనంతరం నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ / చైర్మన్ డాక్టరు రఘుకు శుభాకాంక్షలు తెలిపారు.

# కల్మషం లేని కార్యకర్తను కోల్పోయాం..



ఊరుకొండ : అమృత్ తెలంగాణ: పార్టీ బలోపేతానికి అహర్నిశలు కష్టపడి పని చేసిన కల్మషం లేని కార్యకర్త.. నిస్వార్థ నాయకుడు గడ్డం మహేందర్ ను కోల్పోయామని.. గడ్డం మహేందర్ మృతి పార్టీకి తీరని లోటు అని ఓబీసీ జిల్లా అధ్యక్షులు, నర్సంపల్లి మాజీ సర్పంచ్ వాగులుదాస్ నిరంజన్ గౌడ్ అన్నారు. సోమవారం గుండెపోటుతో మృతి చెందిన ఊరుకొండ గడ్డం మహేందర్ ను ఓబీసీ జిల్లా అధ్యక్షుడు వాగుల్ దాస్ నిరంజన్ గౌడ్ తన కార్యకర్తలతో వచ్చి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాయిత కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చి

తన వంతు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకట్ నర్స్, తాడెం చిన్న, సల్వాది శేఖర్, ఆనంద్ గౌడ్, తిరుపతి రెడ్డి, నరేందర్ గౌడ్, డాన్ శివ, వాగుదాస్ లావణ్య నిరంజన్ గౌడ్, పలువరు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

## జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపిఎస్







అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....

ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులు వేగంగా పరిష్కరించండి: కలెక్టర్



వనపర్తి :అమృత్ తెలంగాణ: ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారంకలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డిప్యూటీ కలెక్టర్రంజిత్ తో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజావాణి సహా సీఎం ప్రజావాణి నుంచి వచ్చే ఫిర్యాదులు, సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 34 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులుకృషిచేయాలనిఅధికారులను సూచించారు. ప్రజావాణికార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటుచోరీ పద్ధతిలోనే బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది

అచ్చంపేట :అమృత్ తెలంగాణ: ఓటు చోరీ పద్ధతిలోనే కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడు సార్లు అధికారంలోకి వచ్చిందని టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. ఓటు చోరీపై సంతకాల సేకరణను సోమవారం అచ్చంపేటలో నిర్వహించారు. బీజేపీ చేసిన ఓటు చోరీలపై ప్రజలకు అవగాహన కల్పించేలా నిర్వహిస్తున్న సంతకాల సేకరణ పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పంచాయతీరాజ్ సంఘటన చైర్మన్ చత్రు



నాయక్, మండల పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి, కాశన్న యాదవ్, నాయకులు సునీల్, రమేష్, అంజి, మల్లేష్, స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# డ్రాగన్ బ్యూటీ క్రేజ్ తగ్గట్టుగానే..!



ఇప్పటికే తెలుగు, తమిళ్ లో వరుస ఆఫర్లు అందుకుంటుంది కయదు. అనుదీప్ కెవి, విశ్వక్ సేన్ కాంబినేషన్ లో వస్తున్న సినిమాలో అమ్మడు లక్కీ ఛాన్స్ అందుకుంది. ఎన్ని సినిమాలు చేశామన్నది కాదు ఎప్పుడు పాపులర్ అయ్యామన్నది ముఖ్యం అన్నట్టుగా ఇండస్ట్రీకి వచ్చి ఎన్నాళ్లయ్యింది అన్నది కాదు. ఎప్పుడు క్రేజ్ తెచ్చుకున్నాం అన్నది హీరోయిన్స్ కి లెక్క ఉంటుంది. అలా చేస్తున్న సినిమాలతో సినిమా సినిమాకు తమ రేంజ్ పెంచుకునే వారిలో చాలామంది భామలు ఉండగా వారిలో కొత్తగా డ్రాగన్ బ్యూటీ కయదు లోహర్ చేరింది. ప్రదీప్ రంగనాథన్ తో డ్రాగన్ సినిమాలో అమ్మడు నటించగా ఆ సినిమాతో సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది. ఐతే ఈ సినిమాలో ఆమె పర్ఫార్మెన్స్ కి అదిరిపోయే మార్కులు పడ్డాయి. డ్రాగన్ ముందు వరకు కయదు రేంజ్ వేరు. ఆ సినిమా రిలీజ్ అయ్యాక కయదు లెవెల్ మారిపోయింది. డ్రాగన్ హిట్ తో యూత్ లో కయదుకి సూపర్ ఫాలోయింగ్ ఏర్పడింది. ఐతే డ్రాగన్ బ్యూటీ తన పాపులారిటీకి తగినట్టుగానే ప్లానింగ్ చేస్తుంది. ఇప్పటికే తెలుగు, తమిళ్ లో వరుస ఆఫర్లు అందుకుంటుంది కయదు. అనుదీప్ కెవి, విశ్వక్ సేన్ కాంబినేషన్ లో వస్తున్న సినిమాలో అమ్మడు లక్కీ ఛాన్స్ అందుకుంది. జాతిరత్నాలు సినిమా డైరెక్టర్, మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరో కాబట్టి ఈ సినిమా తప్పనిసరిగా కయదుకి మంచి హిట్ ఇస్తుందని నమ్ముతున్నారు. ఇదిలాఉంటే అమ్మడు సోషల్ మీడియా లో కూడా సందడి చేస్తుంది. ఆడియన్స్ లో తనకు వచ్చిన ఈ ఐడెంటిటీని మరింత పెంచుకునేలా చేస్తుంది కయదు లోహార్. అమ్మడు ఇలా ఫోటో షేర్ చేస్తే చాలు అలా వైరల్ అయిపోతున్నాయి. ముఖ్యంగా తెలుగు ఆడియన్స్ అయితే కయదు అంటే చాలా క్రేజీగా ఉన్నారు. ఆల్రెడీ కయదు టాలెంట్ చూసే శ్రీవిష్ణు అల్లూరి సినిమాకు ఆమెకు తీసుకున్నాడు. కానీ ఆ సినిమా వర్క్ అవుట్ కాకపోవడంతో ఆమెను ఎవరు పట్టించుకోలేదు. డ్రాగన్ సినిమా సక్సెస్ తర్వాత శ్రీవిష్ణు అల్లూరి సినిమా వీడియోస్ ట్రెండ్ అయ్యాయంటే కయదుకి తెలుగులో ఉన్న ఫాలోయింగ్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. ఐతే పాపులారిటీ అందరికీ వస్తుంది కానీ దాన్ని సక్సెస్ ఫుల్ కెరీర్ గా మలచుకోవడంలోనే కథానాయికల క్లవర్ నెస్ ఆధారపడి ఉంటుంది. అందుకే కయదు కూడా మంచి ప్లానింగ్ తోనే సినిమాలు చేస్తున్నట్టు తెలుస్తుంది. మరి తెలుగులో అమ్మడికి వచ్చిన ఈ క్రేజ్ తో స్టార్ హీరోయిన్ రేంజ్ కి వెళ్లేలా తన సినిమాల సెలక్షన్ ఉంటుందా లేదా అన్నది చూడాలి.

# రంభ ఊర్వశి మేనక చేతులెత్తేస్తారు!

నోరా సోషల్ మీడియాల్లో బోల్డ్ ఫోటోషూట్లతోను పాపులరైంది. ఈ బ్యూటీ తాజా ఫోటోషూట్ నెవ్వర్ బిఫోర్ అంటూ కితాబిచ్చేస్తోంది యూత్. స్వర్గంలోరంభ- ఊర్వశి- మేనక లను కొట్టే అందగత్తెలున్నారా? ఇంద్రుని కుమార్తెల అందచందాల సమ్మోహనానికి గురి కాని మగాడున్నాడా? .. కానీ ఇప్పుడు ఆ అభిప్రాయం మార్చుకుంటారు. ఇదిగో ఇక్కడ ఆ ముగ్గురిని తలదన్నే అప్సరస ప్రత్యక్షమైంది. ఒకే ఒక్క లుక్కు చాలు.. అల్ట్రా బ్యూటీ ముందు పోటీపడలేక రంభ ఊర్వశి మేనక చేతులెత్తేస్తారు. పోటీ నుంచి నిరభ్యంతరంగా తప్పుకుంటారు. భారతీయ సినీపరిశ్రమలో దశాబ్ద కాలంగా హవా సాగిస్తున్న మొరాకో బ్యూటీ నోరా ఫతేహి దేవతా సుందరి రూపంతో కుర్రకారు గుండెల్లో నిదురిస్తోంది. మతి చెడే అందంతో కవ్వించడంలోనే కాదు.. అద్భుతమైన డ్యాన్సింగ్ ప్రతిభతో హృదయాలను



గెలుచుకుంది. నోరా సోషల్ మీడియాల్లో బోల్డ్ ఫోటోషూట్లతోను పాపులరైంది. ఈ బ్యూటీ తాజా ఫోటోషూట్ నెవ్వర్ బిఫోర్ అంటూ కితాబిచ్చేస్తోంది యూత్. ప్రఖ్యాత బ్రైడ్స్ టుడే కవర్ పేజీ కోసం నోరా ఫోజులు గుబులు రేకెత్తిస్తున్నాయి. ఈ భామ వైట్ అండ్ బ్లాక్ డిజైనర్ డ్రెస్ లో ఎంతో అందంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఆ నుదుటిన పాపిడిబొట్టు.. నల్లని కాటుక కళ్లు.. మెడలో వెండి హారం.. చూడగానే భారతీయ ట్రెడిషన్ ని ఎలివేట్ చేస్తుంటే, జడలో పది మూరల మల్ల చెండు సువాసనలు కుర్రకారును మత్తులోకి దించుతోంది. కెరీర్ మ్యాటర్ కి వస్తే...లారెన్స్ మాస్టార్ కాంచన చిత్రంలో నోరా ఫతేహి ఓ కీలక పాత్రలో నటిస్తోంది. ఈ సినిమా తాజా అప్ డేట్ తెలియాల్సి ఉంది. మరోవైపు రియాలిటీ షోల జడ్జిగాను నోరా పాపులరైంది.

# కిల్లింగ్ లుక్స్‌తో మిల్కీ బ్యూటీ

ఈమె చేసిన ఐటెం సాంగ్స్‌కి మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో ముందు ముందు మరిన్ని చేసే అవకాశాలు ఉన్నాయి. మిల్కీ బ్యూటీ తమన్నా ఇండస్ట్రీలో అడుగు పెట్టి రెండు దశాబ్దాలు కావస్తుంది. 2005లో శ్రీ సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించడంతో పాటు ఎన్నో ప్రత్యేక పాటల్లోనూ నటించిన విషయం తెల్సిందే. హీరోయిన్‌గా మిల్కీ బ్యూటీ ఈమధ్య కాస్త స్లో అయినప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ఈమె ఇప్పటికీ వరుసగా సినిమాలు చేయడంతో పాటు వెబ్ సిరీస్‌ల్లో నటించడంతో పాటు మ్యూజిక్ వీడియోలను సైతం వదలడం లేదు. ఈమె చేసిన ఐటెం సాంగ్స్‌కి మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో ముందు ముందు మరిన్ని చేసే అవకాశాలు ఉన్నాయి. సినిమాలు, వెబ్ సిరీస్‌లు ఇలా అన్ని చోట్ల తన ప్రతిభను చూపిస్తూ తమన్నా ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతూనే ఉంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్‌తో సినిమాల్లో నటించడం ద్వారా ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతూ వస్తుంది. స్కిన్ షో చేసిన పాత్రలతోనే కాకుండా నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్లోనూ నటించడం ద్వారా తమన్నాకు మంచి గుర్తింపు దక్కింది. ప్రస్తుతం ఈమె ఓదెల 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది. ఆ సినిమాలో లేడీ అఘోరి పాత్రలో నటించడం ద్వారా సర్‌ప్రైజ్ చేయబోతుంది. అఘోరి పాత్రలో నటించేందుకు తమన్నా ఎలా ఒప్పుకుందంటూ కొందరు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.



సినిమాలతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఇలాంటి ఫోటో షూట్స్‌తో తమన్నా సోషల్ మీడియాలో సందడి చేస్తూనే ఉంటుంది. ఈసారి మిల్కీ బ్యూటీ కవ్వించే చూపులతో చంపేస్తోంది. వయసు పెరిగినా కొద్ది తమన్నా మరింత అందంగా కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.




# సారీలో సెగలు పుట్టిస్తోన్న షామా సికిందర్!



బాలీవుడ్ టెంప్టింగ్ సంచలనం షామా సింకిందర్ హాట్ షో గురించి చెప్పాల్సిన పనిలేదు. నిక్కరేసినా..బికిని వేసినా..అందమైన చీర కట్టినా తనదైన మార్క్ ఎలివేషన్ తప్పనిసరి. చేతిలో సినిమాలు లేకపోయినా నెట్టింట క్రేజీ బ్యూటీగా వెలిగిపోతుందంటే? తనలో ఆ గ్లామర్ సీక్రెట్ అన్నదే కారణం. అందాల భామల్లో షామా షో మరింత ప్రత్యేకం. తనలో ఆ క్వాలిటీనే మిగతా భాలల నుంచి వేరు చేస్తుంది. యువత సహా పండు ముసలి వరకూ షామా హాట్ షోకి ఫ్లాట్ అయిపోవాల్సిందే. తాజాగా అమ్మడు మరోసారి సంప్రదాయ చీరకట్టులోనే చుక్కలు చూపిస్తుంది. ఇదిగో ఇక్కడిలా గులాబీ వర్ణం పువ్వుల డిజైన్ చీర మ్యాచింగ్ రవిక ధరించి వావ్ అనిపిస్తుంది. చీరందమంతా షామా అందాల్లోనే దాగి ఉందా? అని ఆశ్చర్యం తప్పదు. సిగ్గులొలకబోస్తూ రెండు కళ్లు మూసుకుని పెదాలపై నవ్వుతో కుర్రాళ్లని అలా తొంగి చూసేలా చేయడం లేదు! ఒక ఫోటోలో అమ్మడి చెవులీలు హైలైట్ అని చెప్పాలి. డిజైన్ దిద్దులు అమ్మడి అందాన్ని మరింత ఫోకస్ చేస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తైతే షామాలో సిసలైన అందాలు మరో ఎత్తుగా నిలుస్తున్నాయి. పైటలా సైడేసి అందాలు విందు చేసేసింది. షోల్డర్ లెస్ బ్లౌజ్ లో షామా ఎద అందాలు ఓ రేంజ్ లో మంటలు పుట్టిస్తున్నాయి.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com